
సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

## ప్రభుత్వ విప్ సునీత గెలుపు కోసం కృషి చేయాలి

● మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

తుర్కపల్లి, నవంబర్ 15 : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకోని ముమ్మర ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలకు వివరించాలని సూచించారు. ఆలేరులో గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహ్మారెడ్డి, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నామసాని సత్యనారాయణ, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, మల్లప్ప, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, బొరెడ్డి రాంరెడ్డి, కల్లూరి నరసింహ్మారెడ్డి, లంబాడ హక్కుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బూక్యా రవీందర్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేశ్‌యాదవ్, నాయకులు నల్ల శ్రీకాంత్, కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు


యువకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్

ఆలేరు రూరల్, నవంబర్ 15 : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డితోనే ఆలేరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని కందిగడ్డతండాకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచులు కేతావత్ సుజాతా వీరయ్యానాయక్, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, కేతావత్ బొరిలాల్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు నరేశ్‌నాయక్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రవినాయక్, శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కే సబ్బండ వర్గాల మద్దతు

- సీఎం కేసీఆర్ పాలనపై పూర్తి విశ్వాసం
- బస్వాపూర్ బాధితులకు అండగా నిలిచాం
- యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పని చేస్తాం
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి


జంగంపల్లిలో మహిళలతో సెల్ఫీ దిగుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, నవంబర్ 15 : గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీకి విశేష స్పందన లభిస్తుందని, అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం యాదగిరిగుట్ట మండలంలోని లప్పనాయక్‌తండా, రాళ్లజనగాం, జంగంపల్లి, మైలారీగడ్డతండా, మల్లాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం ఉందని, సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. లప్పనాయక్ తండా నిర్వాసితులకు అండగా నిలిచామని, వారికి త్వరలో వారికి ఇండ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. దాతారుపల్లిలో సర్వే నంబర్ 294లో 30.13 ఎకరాల భూమిని కేటాయించామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల పట్టాలను అందజేశామని చెప్పారు. దీంతోపాటు ఒక్కొక్కరికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద రూ.7.60 లక్షలు అందజేశామని, వ్యవసాయ భూములు కోల్పోయిన వారికి మూడు విడుతలుగా ఆర్థిక సాయం అందజేసినట్లు వివరించారు. బస్వాపూర్ నిర్వాసితులకు కడుపులోకి పెట్టుకుని కాపాడుకునే బాధ్యత తనదన్నారు. రాబోయే రోజుల్లో ఆలేరు నియోజవకర్గ యువతకు ఉపాధికల్పనే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఇప్పటికే తుర్కపల్లిలో 138 ఎకరాల భూమిని టీఎస్ఐఐసీకి అప్పగించామని తెలిపారు. త్వరలోనే కొత్త పరిశ్రమలను స్థాపించి అనేక మంది యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫేస్టోను పూసగుచ్చి న్నట్లు వివరించారు కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, జడ్పీటీసీ తోటకూరి బీరయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మండల సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వంటేరు సురేశ్‌రెడ్డి, సర్పంచులు ధీరావత్ బుజ్జి శంకర్‌నాయక్, బైరగాని పుల్లయ్యగౌడ్, తెల్జిరి శ్రీశైలం, గుండ్ల సరిత, ఎంపీటీసీ కాల్నె అయిలయ్య, నాయకులు ఆరే మల్లేశ్, మిట్ట వెంకటయ్య పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : యల్లాపురం రోడ్ షోలో పాల్గొన్న ప్రజలు

## కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మితే నట్టేట ముంచుతారు

- దివ్యాంగులకు అండగా బీఆర్ఎస్
- దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆలేరు, నవంబర్ 15 : దివ్యాంగులకు దేశంలో ఎక్కడా లేనంతగా అధిక పింఛన్లు అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని, ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మితే నట్టేట ముంచుతారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర దివ్యాంగులు కార్పొరేషన్ చైర్మన్ కె.వాసుదేవరెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేండ్లలో దివ్యాంగుల పింఛన్ కోసం రూ.10,300 కోట్లు ఖర్చు పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. స్వరాష్ట్రంలో దివ్యాంగులకు 100శాతం సబ్సిడీతో పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అధికారం చేపట్టడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలుపరచలేక చేతులెత్తేస్తున్నాయన్నారు. విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముచ్చటగా మూడోసారి కారుకే ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కె.వాసుదేవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు పుట్ట మల్లేశ్, గంగుల శ్రీనివాస్, యాదగిరిగుట్ట జడ్పీటీసీ అనూరాధ, బండ జహంగీర్ ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న దివ్యాంగులు

## సమన్వయంతో పని చేయాలి : ఎంపీపీ సుశీల

తుర్కపల్లి, నవంబర్ 15 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ బూక్యా సుశీలారవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ... వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు గిద్దె కర్ణాకర్, కోమటిరెడ్డి సంతోష పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం మండల కమిటీ

తుర్కపల్లి, నవంబర్ 15 : మున్నురుకాపు సంఘం మండల సమావేశం బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. సంఘం మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు సుంకరి శట్టయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా ఆకుల బాలరాజు, ఉపాధ్యక్షులుగా ప్రేమ్‌కుమార్, సురేందర్, ప్రధాన కార్యదర్శిగా దుర్వాస్, కార్యదర్శిగా సతీశ్‌కుమార్, పలుగుల రజిని, సహాయ కార్యదర్శిగా రవి, నర్సింహులు, కోశాధికారిగా వెంకటేశాన్ని ఎన్నుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**

★ Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**CHANGE OF NAME**

★ I, MUHAMMED ZIAUDDIN OWAIS, R/o. H.No. 6-2-905/4/2, Meer Bagh Cly., Nr. Nalgonda Public School, Nalgonda Town Dist., TS. Changed My Name as MOHAMMED ZIAUDDIN OWAIS (New), S/o. Mohammed Kaleemuddin.
NT-320800

**కావలెను**

నల్లగొండ పట్టణంలోని DVKరోడ్డు, HP పెట్రోల్ బంక్ వెనుక గల మా ఇంట్లో 3rd క్లాస్ ఇంగ్లీష్ మీడియం హోమ్ ట్యూషన్ చెప్పడానికి టీచర్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్:7995402903, 9640756381.
NLG-15097

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638